సర్వర్ డౌన్‌తో నిలిచిన రిజిస్ట్రేషన్ సేవలు

సిద్దిపేట, జులై 11 : నిత్యం జనంతో కిక్కిరిసి ఉండే సిద్దిపేట సబ్ రిజిస్టర్ కార్యాలయం గురువారం బోసిపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ శాఖ సర్వర్ డౌన్ కావడంతో, ఈకేవైసీ రాకపోవడంతో సిద్దిపేట లోనూ రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోయాయి. సిద్దిపేట అర్బన్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో 20 డాక్యుమెంట్లు రాగా ఉదయం తొలి గంటలో మూడు డాక్యుమెంట్లు మాత్రమే రిజిస్ట్రేషన్ అయ్యాయి. సిద్దిపేట రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో 8 డాక్యుమెంట్లు రాగా సర్వర్ డౌన్ కావడంతో ఒక్క డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కాలేదు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వినియోగదారుల సైతం వేచి చూసి ఎంతకి సర్వర్ రాకపోవడంతో వెళ్లి పోయారు.

సర్వర్ డౌన్ అవ్వడంతో బోసిపోయిన సిద్దిపేట సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం

ఎమ్మెల్యే 'పల్లా' పరామర్శ..

చేర్యాల, జూలై 11 : బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ సోదరుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు మేడిశెట్టి బాలరాజు ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాలరాజు చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీశ్, సీనియర్ నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, బీరెడ్డి ఇన్నారెడ్డి, గోనే హరి, పచ్చి మడ్ల సిద్ధిరాములు, అవుశెర్ల కిశోర్ తదితరులు ఉన్నారు.

మేడిశెట్టి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సందర్శన

సిద్దిపేట, జులై 11 : డీఎంహెచ్ ఆదేశాల మేరకు రాష్ట్ర సర్వేలెన్సీ నోటిఫికేషన్ జిల్లాలోని పలు పీహెచ్‌సీలను సందర్శించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ తెలిపారు. గురువారం రాష్ట్ర సర్వేలెన్సీ యూనిట్ బృందం సభ్యులు మోహన్ కురువ, రాజీవ్, ముక్తేశ్వర్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, జిల్లా ఏపీ డమాలజిస్ట్ రాథోడ్ సోహన్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాస్‌తో సమావేశమై చర్చించారు. అనంతరం చిన్నకోడూరు మండలం ఇబ్రహీం నగర్, సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు పీహెచ్‌సీ,సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్ యూపీహెసీ, జిల్లా ప్రభుత్వ జనరల్ దవాఖానలను సందర్శించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన వ్యాధుల సంబంధించిన సమాచారాన్ని రాష్ట్ర కార్యాలయానికి ఎప్పటికప్పుడు అప్‌టూడేట్ చేయాలని సూచించారు.

చిన్న కోడూరు మండలం ఇబ్రహీం నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శిస్తున్న బృందం

నాచగిరి ఆలయ హుండీ లెక్కింపు

వర్గల్, జూలై 11 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నాచగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయాన్ని గురువారం జిల్లా ఎండోమెంట్ అధికారులు ఆలయ ఈవో అన్నపూర్ణల సమక్షంలో నాచగిరిక్షేత్ర సిబ్బంది, గజ్వేల్ ప్రాంతానికి చెందిన సత్యసాయిసేవా సమితి భక్త జనమండలి సభ్యులు, హైదరాబాద్‌కు చెందిన శ్రీభ్రమరాంబిక సేవాసమితి సభ్యులు లెక్కించారు. మొత్తం 72 రోజులకు గానూ రూ 14,72,097 లక్షలు వచ్చినట్లు ఈవో తెలిపారు. భక్తుల సౌకర్యార్థం తీసుకుంటున్న ప్రత్యేక వసతుల కారణంగా హుండీ ఆదాయం పెరుగుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ సుధాకర్‌గౌడ్, సిబ్బంది పాండు, నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank — సిండికేట్ Syndicate — గజ్వేల్ బ్రాంచ్ (4174), D.No.8-1951, మెయిన్ రోడ్, -502278.

స్వాధీనం నోటీసు [సెక్షన్ 13(4)] (స్థిర ఆస్తి కోసం)

అయితే:

సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) (ఇకపై "చట్టం"గా సూచించబడుతుంది) మరియు సెక్షన్ 13 కింద ప్రదానం చేయబడిన అధికారాల అమలులో కింద సంతకం చేయబడిన కెనరా బ్యాంక్ అధీకృత అధికారి (12) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదవబడింది, రుణగ్రహీత క్రీని పిలుస్తూ 09.05.2024 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేసింది. సిలువేరు అంజ గౌడ్, S/o. ముకా గౌడ్ Hno. 5-03, అహ్మదీపూర్ విల్, Mdl. గజ్వేల్, సిద్దిపేట జిల్లా, తెలంగాణ-502278, నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి, రూ. 16,03,883.80 (రూపాయలు పదహారు లక్షల మూడు వేల ఎనిమిది వందల ఎనభై మూడు మరియు పైసా ఎనభై మాత్రమే), పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు.

రుణగ్రహీత ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే, కింద సంతకం చేసిన వ్యక్తి తనకు/అమెకు సెక్షన్ 13 (4) కింద ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీతకు మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వబడుతుంది. 2024 జూలై 09వ తేదీన ఈ చట్టంలోని రూల్ 8 & 9తో చదవబడిన రూ. మొత్తానికి కెనరా బ్యాంక్ ఛార్జీకి లోబడి ఉంటుంది. 16,30,438.80/- మరియు దానిపై వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. సురక్షితమైన ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించారు.

స్థిరాస్తి వివరణ Sy. No. 130/A1,130/AA మరియు 130/E లలో ప్లాట్ నెం 35లో 150 చదరపు గజాల విస్తీర్ణంలో 584.64 చదరపు అడుగుల ఫ్లింత్ విస్తీర్ణంలో కొత్తగా నిర్మించిన ఇంటి అన్ని భాగాలు మరియు పారిపల్ (ఇంటి సంఖ్య కేటాయించబడలేదు) అమలు చేయబడింది. సిద్దిపేట జిల్లా, గజ్వేల్ మండలం, గజ్వేల్ మండలం, ముస్సాపల్లి పరిధిలోని ముట్రాజ్‌పల్లిలో ఉన్న ముట్రాజ్‌పల్లి వద్ద ఉన్న SRO గజ్వెల్‌తో 19-12-2019 నాటి దాక్యుమెంట్ డీడ్ నంబర్ 15124/2019తో కూడిన దస్తావేజు.

సరిహద్దు:- తూర్పు: 21 అడుగుల రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 34, ఉత్తరం: ప్లాట్ నెం. 36, దక్షిణం: ప్లాట్ నెం. 32

తేదీ: 09.07.2027 సం/- అధీకృత

స్థలం: గజ్వేల్ అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank — సిండికేట్ Syndicate — హుస్నాబాద్ బ్రాంచ్ 6471

అనుబంధం - 2

(డిమాండ్ నోటీసు) [సెక్షన్ 13(2)]

1.) కోదూరి రమేష్ (రుణగ్రహీత), S/o. బాలమల్లు, H.No. 18- 4-102/H/5, రాఘవేంద్ర నగర్, రాఘవేంద్ర నగర్ కాలనీ, సిద్దిపేట-502103.

డియర్ సర్,

సబ్: సెక్యురిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) కింద నోటీసు జారీ చేయబడింది.

శ్రీ/శ్రీమతి/Ms. కోదూరి రమేష్ (రుణగ్రహీత), S/o. బాలమల్లు, H.No. 18-4-102/H/5, రాఘవేంద్ర నగర్, రాఘవేంద్ర నగర్ కాలనీ, సిద్దిపేట-502103. ఎప్పటికప్పుడు మా హుస్నాబాద్ (6471) శాఖ నుండి క్రెడిట్ సౌకర్యం / సౌకర్యాలు పొందారు:

షెడ్యూల్ -ఎ: [రుణగ్రహీత పొందే క్రెడిట్ సౌకర్యం/ఖచిత వివరాలు]

క్ర.సం.	లోన్ సంఖ్య	లోన్ యొక్క స్వభావం/మంజూరీ	పరిమితి తేదీ	పరిమితి రేటు
1.	6471630000007	హౌసింగ్ లోన్	01.12.2018	రూ.18,00,000.00

షెడ్యూల్ -సి: [తేదీ ప్రకారం బాధ్యత వివరాలు]

క్ర.సం.	లోన్ సంఖ్య	రుణం యొక్క స్వభావం/వడ్డీ	తేదీ ప్రకారం వడ్డీతో కూడిన బాధ్యత	మొత్తం
1.	6471630000007	హౌసింగ్ లోన్	14,48,544.07	10.85%

పైన పేర్కొన్న లోన్/క్రెడిట్ సౌకర్యాల ఇకర్ల షెడ్యూల్‌లో మరింత ప్రత్యేకంగా వివరించిన ఆస్తులకు తనఖా పెట్టడం ద్వారా, మీరు అనుకూలంగా మీరు అమలు చేసిన సంబంధిత డాక్యుమెంట్‌ల ద్వారా సమ్మతించగా సురక్షితం చేయబడతాయి. మీరు నిర్దేశించిన నిబంధనలు మరియు షరతుల ప్రకారం మీ బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమైనందున బ్యాంక్ 30/06/2024న రుణాన్ని NPAగా వర్గీకరించింది. కాబట్టి, రూ. మొత్తం బాధ్యతను డిశ్చార్జ్ చేయమని మిమ్మల్ని కోరుతూ సబ్‌సెక్షన్ చట్టంలోని సెక్షన్ 13(2) కింద మేము మీకు ఈ నోటీసును జారీ చేస్తున్నాము. **14,48,544.07 (రూపాయిలు. పద్నాలుగు లక్షల నలభై ఎనిమిది వేల ఐదు వందల నలభై నాలుగు మరియు పైసా ఏడు మాత్రమే)** పెరిగిన మరియు తాజా వడ్డీ మరియు ఇతర ఖర్చులతో, నోటీసు తేదీ నుండి అరవై రోజులలోపు, విఫలమైతే మేము అన్నింటినీ అమలు చేస్తామని లేదా సబ్‌సెక్షన్ చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం ఏదైనా పాక్షము.

ఇంకా, మా ముందస్తు అనుమతి లేకుండా, షెడ్యూల్‌లో పేర్కొన్న ఏదైనా సురక్షిత ఆస్తులతో ఏ పద్ధతిలోనైనా వ్యవహరించకుండా మీరు దీని ద్వారా నిరోధించబడ్డారు. ఇది సబ్‌సెక్షన్ చట్టం మరియు/లేదా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం కింద మీకు అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర హక్కులకు పక్షపాతం లేకుండా ఉంటుంది.

సురక్షితమైన ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, SAR-FAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై మీ దృష్టిని ఆహ్వానించారు.

ఖ్రాంచ్ రికార్డ్‌లో మీకు చిరగిగా తెలిసిన చిరునామా కారణంగా రిజిస్టర్డ్ పోస్ట్ ఆక్ ద్వారా కూడా మీకు డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

(గమనిక- సృటికీకరించబడనప్పటికీ, పార్టీ ద్వారా ఏదైనా నాన్-ఫండ్ ఆధారిత పరిమితులు ఉంటే, దయచేసి పేర్కొనండి)

షెడ్యూల్ -బి

[భద్రతా ఆస్తుల వివరాలు3]

క్ర.సం.	స్థిరమైన	ప్రైటీల్ హోల్డర్ యొక్క పేరు
1.	Sy. No. 1917 & 1918 ప్రాంతం 110 చదరపు గజాల మొత్తం భాగం మరియు పార్శిల్ ఇం.నెం. 3-37 రాఘవేంద్ర నగర్ కాలనీ స్ట్రీట్ నెం 2 సిద్దిపేట జిల్లా మరియు రిజిస్టర్ సేల్ డీడ్ నెం 14866/2018 తేదీ: 01/12/2018 ఎస్.ఆర్.ఓ. సిద్దిపేట్ తో నమోదు చేయబడింది. సరిహద్దు: ఉత్తరం: ప్లాట్ నెం 5 & 8, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: జిలా శ్రీనివాస్‌కు తూర్పు వైపు ప్లాట్ నెం 6, పశ్చిమం: 30 అడుగుల వెడల్పు రోడ్డు.	కోదూరి రమేష్

తేదీ: 02-07-2024 సం/- అధీకృత అధికారి,

స్థలం: హుస్నాబాద్ కెనరా బ్యాంక్

'మల్లన్న' ఆశీస్సులతో బలమైన శక్తిగా బీఆర్ఎస్

చేర్యాల, జూలై 11 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆశీస్సులతో బీఆర్ఎస్ మరింత బలీయమైన శక్తిగా ముందుకు సాగుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తుందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను చేర్యాలలో గులాబీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయవర్గాలు ఘనస్వాగతం పలికాయి. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు ఆశీస్సులు అందుకున్నారు. పట్టణంలోని అంగడి అవరణలో జరిగిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించగా, బీఆర్ఎస్ చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పల్లా అభిమానులు 75 మందికి పైగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పట్టణ,మండల పార్టీ కమిటీల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేకును ఎమ్మెల్యే కట్ చేసి కార్యకర్తలకు, నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ చేర్యాల, మద్దూరు, ధూళిమిట్ట మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం, మేక సంతోశ్, మంద యాదగిరి, ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, వైస్ చైర్మన్ పురుమ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, తలారి కీర్తనకిషన్, మాజీ జడ్పీటీసీ సిలువేరు సిద్ధప్ప, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పెడుతల ఎల్లారెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జింకల పర్వతాలు యాదవ్, గదరాజు చందు, కౌన్సిలర్ జుబేదాఎక్బాల్, బీఆర్ఎస్ యువజన విభాగం ఇన్‌చార్జి శివ గారి అంజయ్య, తాడెం రంజితాకృష్ణమూర్తి, మానస, మాజీ వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి, కోతి దాసు, టౌన్ యూత్ అధ్యక్షుడు యాట భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి మల్లన్న సన్నిధిలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

- ఘనంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు
- చేర్యాల రక్తదానం చేసిన గులాబీ శ్రేణులు, అభిమానులు
- వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే

ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ

చేర్యాల, జూలై 11 : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ కార్యదర్శి గదరాజు యాదగిరి, మాజీ సర్పంచ్‌లు బండమీది సంతోషి కరుణాకర్, యేనుగుల దుర్గయ్య ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో సర్కారు దవాఖానలో బీఆర్ఎస్ నాయకులు వంద మంది పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేర్యాల ప్రాంత ప్రజలకు చేస్తున్న సేవలు మరువలేనివన్నారు. ఆయన ఆధ్వర్యంలో చేర్యాల అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. కొమురవెల్లి మాజీ ఉపసర్పంచ్ కొండా శ్రీధర్, అడ్వకేట్ సురేందర్, నాయకులు జితేందర్‌రెడ్డి, ప్రజ్ఞాపురం నర్సింహులు తదితరులు ఉన్నారు.

చేర్యాల దవాఖానలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

విద్యార్థులకు బుక్కులు, పలకలు పంపిణీ

కొమురవెల్లి, జూలై 11 : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం కొమురవెల్లి మండలంలోని రసూలాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మాజీ సర్పంచ్ పచ్చిమండ్ల స్వామిగౌడ్ నోట్‌బుక్కులు, పలకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాములు, శ్రీనివాస్, బాబర్, స్వామి, భాను, నాగరాజు, చింటు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

రసూలాబాద్ పాఠశాలలో విద్యార్థులకు బుక్కులు పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ స్వామిగౌడ్

బాసర ఐఐటీకి ఎంపికైన విద్యార్థికి సన్మానం

వర్గల్, జూలై 11: మండలంలోని మైలారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కుమ్మరి నిత్యశ్రీ 2024 పదోతరగతి పబ్లిక్‌పరీక్షలో 9.8 ర్యాంక్ సాధించడంతో బాసర ఐఐటీకి ఎంపికయ్యింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, మైలారం గ్రామస్తులు గురువారం ఘనంగా సన్మానించారు. మైలారంలో పేద రైతుకుటుంబానికి చెందిన విద్యార్థినికి ఐఐటీలో సీటురావడంపై గ్రామస్తులు సంతోషంవ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయ బదిలీల్లో వెళ్లిన ఉపాధ్యాయులకు, నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు వీడ్కోలు, స్వాగతం పలికారు.

నిరుద్యోగులపై దాడి అమానుషం

సిద్దిపేట, జులై 11: ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు జర్నలిస్టులపై పోలీసులు దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెరుగు మహేశ్, బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు నిమ్మ రజనీకాంత్ రెడ్డి తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన దాడికి నిరసనగా గురువారం సిద్దిపేట పట్టణంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఇకనైనా నిరుద్యోగులపై జరుగుతున్న దాడులను, అణచివేత ధోరణిని మార్చుకోవాలన్నారు నాయకులు పెర్క బాబు, సామల్ల సాయి ప్రేమ్, గ్యాదర్ సందీప్, గణేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

లాఠీచార్జి, అరెస్టులు అమానుషం

హుస్నాబాద్, జూలై 11: డీఎస్సీని వాయిదా వేసి తమకు చదువుకునేందుకు సమయం ఇవ్వాలని కోరుతున్న నిరుద్యోగులు, విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడంతోపాటు అక్రమంగా అరెస్టులు చేయడం అమానుషమని బీఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న యువతీ యువకులపై పోలీసులు తమ ప్రతాపం చూపడం సరైన చర్యకాదన్నారు. అధికారంలోకి వస్తే వేలాది ఉద్యోగాలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అసంతరం విస్మరించి నిరుద్యోగులను జైళ్లలో పెట్టిస్తున్నదని విమర్శించారు.

సిద్దిపేటలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ యువజన విభాగం

దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

గజ్వేల్, జూలై 11 : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.6 వేలు, వృద్ధులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, గీతా కార్మికులు, వితంతువులకు రూ.4వేల పింఛన్‌ను వెంటనే పెంచాలని దివ్యాంగుల హక్కు ల పోరాట సమితి గజ్వేల్ డివిజన్ నాయకులు ఉడిది మల్లేశం, తాటికొండ కనకరాజు, మన్నె స్వామి కోరారు. ఈసందర్భంగా గురువారం మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఆసరా పింఛన్‌లను వెంటనే పెంచి లబ్ధిదారులకు అందజేయాలన్నారు. పెండింగ్ పింఛన్‌లను త్వరగా విడుదల చేయాలన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

బెజ్జంకి, జూలై 11: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన కవిత, సబియా సుల్తానా బదిలీపై వెళ్లగా మాధవిలత, సరిత, విజయలత బదిలీపై పాఠశాలకు రాగా, గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు, ఇతర ఉపాధ్యాయులు వారిని సన్మానించారు. పాఠశాల బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు.

శాకాంబరిగా మహా మైసమ్మ

సిద్దిపేట టౌన్, జూలై 11 : ఆషాఢ మాస మహోత్సవాలు జిల్లాకేంద్రం సిద్దిపేటలో వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా ప్రశాంత్‌నగర్‌లో వెలసిన మహా మైసమ్మ ఆలయంలో ఉత్సవాలు రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. గురువారం అమ్మవారు శాకాంబరీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయంలో శుక్రవారం కుంకుమ పూజ, అన్నదానం ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు పయ్యావుల రాజయ్య వెల్లడించారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

మిరుదొడ్డి, జూలై 11 : ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మహిళ మృతి చెందిన సంఘటన మిరుదొడ్డి మండల పరిధిలోని చెప్యాల గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. మిరుదొడ్డి ఎస్సై పరశురాములు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మర్రిపల్లి రేఖ (42) నాలుగు నెల కింద భర్త వెంకటేశ్ మృతి చెందడంతో వ్యవసాయ పనులతో పాటు కూలీ పనులు చేసుకుంటూ పిల్లలతో కలిసి జీవనం సాగిస్తున్నది. గురువారం ఉదయం సమయంలో నల్లాలు వస్తు న్న క్రమంలో నీళ్లను పట్టుకోవడానికి ఇంటిలోని నల్లాకు కరెంట్ మోటర్‌ను బిగించి పైపును సరి చేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే కింద పడి మృతి చెందింది. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసిన ఎమ్మెల్యే

కొమురవెల్లిలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

కొమురవెల్లి, జూలై 11 : కొమురవెల్లి మండల కేంద్రంలో గురువారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గీస భిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టిన రోజు వేడుకల్లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ కొమురవెల్లి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సిలువేరు సిద్ధప్ప, మాజీ సర్పంచ్‌లు పచ్చిమండ్ల స్వామిగౌడ్, బీమనపల్లి కరుణాకర్, గొల్లపల్లి కిష్టయ్య, పడిగన్నగారి మల్లేశం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలకు మొక్కలు నాటాలి

హుస్నాబాద్‌టౌన్, జూలై 11: భవిష్యత్ తరాలకు మొక్కలను పెంచాల్సిన అవసరం ఉందని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితా వెంకన్న అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని 12,14, 20వ వార్డుల్లో గురువారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి పలు రకాల మొక్కలను ప్రజాప్రతినిధులు, అధికారులు అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు గూళ్ల రాజు, బూక్యా సరోజన, వాల సుప్రజ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, వనమహోత్సవం సూపర్‌వైజర్ జాలిగాం శంకర్, ఎన్వీరాన్‌మెంట్ ఇంజినీర్ దయ్యాల రవికుమార్, వార్డు అధికారులు వంశీ, పద్మ, మమత, సాంబరాజు, జవాన్ ప్రభాకర్ ఉన్నారు.

70వేల మొక్కలు నాటడమే లక్ష్యం

మద్దూరు(ధూళిమిట్ట), జూలై 11 : వృక్షోత్సవంలో భాగంగా ఈ ఏడాది ఉమ్మడి మద్దూరు మండల పరిధిలో 70 వేల మొక్కలు నాటనున్నట్లు ఎంపీడీవో రామ్మోహన్ తెలిపారు. గురువారం మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మొక్కలు నాటేందుకు ఉమ్మడి మద్దూరు మండలంలో 110 ఎకరాలు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇండ్లల్లో మరుగుదొడ్లు లేనివారు కొత్తగా మరుగుదొడ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే వారి వివరాలు అందించాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఎంపీవో ఖాజా మోహినుద్దీన్, ఈసీ పరశురాములు పాల్గొన్నారు.

కోర్టు ఎదుట న్యాయవాదుల ధర్నా

హుస్నాబాద్, జూలై 11: సిద్దిపేట జిల్లా కోర్టులో న్యాయవాది రవికుమార్‌పై పోలీసులు దాడి చేయడాన్ని నిరసిస్తూ హుస్నాబాద్ మున్సిఫ్‌కోర్టు ఎదుట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీమోహన్, ఉపాధ్యక్షుడు కన్నోజు రామకృష్ణ మాట్లాడుతూ